# కేజీబీవీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**ప్రైవేట్ వర్సిటీలపై కఠిన చర్యలు.. పునరుత్పాదక ఇంధనానికి స్పష్టమైన విధానం: ఎమ్మెల్సీ కొమురయ్య**

**అగ్నిధార న్యూస్,(హైదరాబాద్) :**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) 15--20 ఏళ్లుగా సేవలందిస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించి ఉద్యోగ, వేతన భద్రత కల్పించాలని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలిలో గురువారం వివిధ అంశాలపై ఆయన మాట్లాడారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న అర్హులైన సిబ్బందికి క్రమబద్ధీకరణ సాధ్యం కానిపక్షంలో దీర్ఘకాలిక ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. విద్యార్హతలు, సర్వీసు కాలాన్ని పరిగణనలోకి తీసుకుని వేతన పరిరక్షణ, వార్షిక వేతన పెంపు, ఇతర సేవా ప్రయోజనాలు కల్పించాలన్నారు. 2024 డిసెంబర్ 10 నుంచి 2025 జనవరి 7 వరకు జరిగిన సమ్మె కాలపు వేతన, పారితోషిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

**ప్రైవేట్ వర్సిటీలపై తనిఖీలు**

యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనలు పాటించని ప్రైవేట్ విశ్వవిద్యాలయాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కొమురయ్య కోరారు. అనుమతికి మించి విద్యార్థులను చేర్చుకోవడం, తగిన అధ్యాపకులు, మౌలిక వసతులు లేకుండా తరగతులు నిర్వహించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.

**పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యం**

రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని పెంచేందుకు సమగ్ర విధానం రూపొందించాలని ఎమ్మెల్సీ సూచించారు. మూతపడిన బయోమాస్, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాలను పునరుద్ధరించాలని కోరారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను సమన్వయం చేసే స్పష్టమైన హైబ్రిడ్ ఇంధన విధానాన్ని ప్రకటించాలన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా పీఎం-కుసుమ్ పథకాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడంతో పాటు ఇళ్లు, గోదాములు, వాణిజ్య సముదాయాలపై పైకప్పు సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటును ప్రోత్సహించాలని కొమురయ్య కోరారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాటలు



**పైడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు 50 బెంచీలు అందించిన ఎంపీ వంశీకృష్ణ**

**అగ్ని ధార న్యూస్ ,(వెల్గటూరు) :**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. వెల్గటూరు మండలం పైడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గత 35 ఏళ్లుగా ప్రజాసేవ కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులోనూ ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్స్‌తోపాటు ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తామని పేర్కొన్నారు.

పాఠశాలకు బెంచీలు అందించిన ఎంపీకి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**1ఐ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి**

**: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**అగ్నిధార న్యూస్,(హైదరాబాద్):**



రామగుండం ప్రాంతంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి పారిశ్రామిక ప్రగతికి ఊతమివ్వాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిపై మాట్లాడిన ఆయన.. పెద్దపల్లి జిల్లాలో ఐటీ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. రామగుండంలో ఎల్లంపల్లి నీరు, విద్యుత్, ఎన్‌టీపీసీ, బొగ్గు వంటి వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో సుమారు 1,800 ఎకరాల భూమిని సేకరించినా పరిశ్రమ ఏర్పాటు కాలేదన్నారు. ఈ నేపథ్యంలో రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు 'మాంచెస్టర్ ఆఫ్ ఇండియా'గా పేరొందిన రామగుండానికి పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రజా ప్రతినిధి స్థానంలో ఉండి చౌకబారు మాటలు మాట్లాడడం ఏంటి

**చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలి**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**




మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ లో రెండు సంఘం నాయకుల ఫిర్యాదు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ప్రజా ప్రతినిధి స్థానంలో ఉండి చిల్లర మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని రెడ్డి సంఘం నాయకులు ఆయన తీరుపై మండిపడ్డారు. శుక్రవారం మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ లో అతనిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో రెడ్డిలు ఇతర కులాలకు చెందిన వారు కలిసిమెలిసి ఉంటూ ఒకరికొకరు సహాయ సహకారాలు చేసుకుంటూ జీవిస్తుంటే తీన్మార్ మల్లన్న తన స్వలాభం రాజకీయ పదవుల కోసం ఒక వర్గాన్ని తిడితే హైలెట్ అవుతానంటూ ఇలా రెడ్డిలకు నీతి లేదు జాతి లేదని మాట్లాడడం ఎంతవరకు సమంజసమని కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదంటూ వెంటనే అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాలకు చెందిన రెడ్డి సంఘం నాయకులు ఆయా గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నాగేపల్లి స్మశానవాటికలో విద్యుత్ వెలుగు



**ఐమ్యాక్స్ లైట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**

**అగ్నిధార న్యూస్,(రామగిరి) :**

మండలంలోని నాగేపల్లి గ్రామ స్మశానవాటిక వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐమ్యాక్స్ లైట్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కొండవీన దివ్య సుధాకర్ ఆధ్వర్యంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. స్మశానవాటికలో సరైన వెలుతురు లేక రాత్రివేళల్లో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి లైట్‌ను ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. దీంతో రాత్రివేళల్లో అంత్యక్రియలకు చీకటి ఇబ్బందులు తొలగుతాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తీగల సదయ్య, మాజీ ఉపసర్పంచ్ వేముల కనుకయ్య, వార్డు సభ్యులు గోపాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఆరేపల్లి శ్రీను, కొండవీన ప్రభాకర్, పోలు హరీష్, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**: సీపీ అంబర్ కిషోర్ ఝా**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**



ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించుకునే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. మండపాలు, విగ్రహాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ?విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, ఎత్తు, మండపం వివరాలతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, ప్రతిష్ఠాపన, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, వాహనం తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం తెలంగాణ పోలీస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ నమోదులో ఇబ్బందులు ఉంటే సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీపీ కోరారు. మండప నిర్వాహకులు పోలీసుల నిబంధనకు లోబడి ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని, పోలీస్ యంత్రంగం 24 గంటలు అందుబాటులో ఉంటుందని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

## గణేష్ ఉత్సవాల్లో డీజేలకు పర్మిషన్ లేదు..



**సీఐ ఇంద్రసేనారెడ్డి**

**అగ్ని ధార న్యూస్,(రామగుండం) :**

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డీజే ఆపరేటర్లు మరియు యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోదావరిఖని సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్స్‌కు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ?గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు పోలీసుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. కేవలం సాధారణ సౌండ్ సిస్టమ్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని, మైక్ సిస్టమ్‌ను రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. ?నిబంధనలను ఉల్లంఘించి డీజే సౌండ్ సిస్టమ్స్ వాడుకుంటే ఆపరేటర్లు, యజమానులు మరియు మండప నిర్వాహకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే డీజే ఆపరేటర్లు, యజమానుల నుంచి బైండోవర్ చేసినట్లు ఆయన వెల్లడించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుని పోలీసుల నిబంధనలకు అందరూ సహకరించాలని సీఐ ఇంద్రసేనారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బీసీ కులగణన శాస్త్రీయంగా చేపట్టాలి

**అగ్నిధార న్యూస్ కమాన్‌పూర్,**

దేశవ్యాప్తంగా చేపడుతున్న జనగణనలో బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో బీసీల కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుని ప్రకటించిందని తెలిపారు. అయితే జనగణన ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ బీసీలకు ప్రత్యేక కులం కాలమ్ లేకుండా కులగణన చేపడితే బీసీ కులాల జనాభా వాస్తవంగా నమోదు కాక నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కులానికి ప్రత్యేక యూనిట్ కోడ్ కేటాయించి, కులాల వారీగా జనాభాను ఖచ్చితంగా నమోదు చేయాలని కోరారు. బీసీల జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు అవకాశం ఉంటుందని పేర్కొన్న ఆయన, కులగణనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

కమాన్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో.. మండల స్థాయిలో ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. మండల విద్యాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

**అగ్నిధార న్యూస్,(రామగుండం) :**



ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని విధానం అమలు చేయడంతో పాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సంఘాల సమాఖ్య పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన ఒకరోజు సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రాజారత్నం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ చెల్లింపు విధానాన్ని మెరుగుపరచాలని, పెన్షన్ పెంచాలని, పెన్షనర్లందరికీ ఒకే విధమైన కరువు భత్యం విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ పెన్షన్ వ్యవస్థ పరిధిలో ఉన్న ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని ఎంచుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. సమ్మె ఒక్కరోజే అయినప్పటికీ వరుస సెలవుల కారణంగా బ్యాంకింగ్ సేవలకు నాలుగు రోజులపాటు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. శుక్రవారం సమ్మె, ఆ తర్వాత రెండో శనివారం, ఆదివారం సెలవులు ఉండగా.. వినాయక చవితి సందర్భంగా పలు రాష్ట్రాల్లో సోమవారం కూడా బ్యాంకులకు సెలవు ఉండే అవకాశం ఉందని రాజారత్నం పేర్కొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి



**అనవసర పరీక్షల పేరుతో కమిషన్ల దందా అరికట్టాలి**

**: తెలంగాణ రక్షణ సేన**

**అగ్నిధార న్యూస్,(కరీంనగర్) :**

ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఫీజులు, అనవసర వైద్య పరీక్షల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం లేకున్నా వివిధ పరీక్షలు, స్కానింగ్‌లు చేయిస్తూ కమిషన్లు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. విజిటింగ్ వైద్యుల ఫీజులు, మందుల ధరలు, గదుల అద్దెల పేరుతో సామాన్యులపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. వైద్యం సేవారంగమని, వ్యాపారంగా మార్చడం సరికాదని పేర్కొన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు, గదుల అద్దెలు, పరీక్షల ధరల పట్టికను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల బిల్లింగ్ విధానాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి నాణ్యమైన వైద్య సేవలు, మందులు, వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే పెద్ద అనారోగ్యానికైనా ఒక్క రూపాయి చెల్లింపు లేకుండా ఉచిత వైద్యం అందించే పథకాన్ని అమలు చేస్తామని హరిప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**సెప్టెంబర్ 25న ఏఐకేఎంఎస్ జిల్లా ప్రథమ మహాసభ**

**అగ్నిధార న్యూస్,(పెద్దపల్లి) :**

కౌలు రైతులకు తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25న పెద్దపల్లిలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రథమ మహాసభ పోస్టర్‌ను గురువారం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో వేలాది ఎకరాల మిగులు భూములు ఉన్నప్పటికీ అర్హులైన వేలాది మంది భూమిలేని రైతులు కౌలు రైతులుగా జీవిస్తున్నారని తెలిపారు. కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, పంట నష్టపరిహారం, ప్రభుత్వ సబ్సిడీలు అందడం లేదని పేర్కొన్నారు. కౌలు చెల్లిస్తూ వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. రైతాంగ సమస్యలపై సెప్టెంబర్ 25న జరిగే మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్.భీమన్న తెలిపారు. మహాసభను రైతులు, కూలీలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దాముక లచ్చన్న, భూష్పాక దేవన్న, సమ్మక్క, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్భాటాలకు స్వస్తి.. ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతిద్దాం

**గణపతి మండపాల్లో సంప్రదాయ విరుద్ధ ప్రదర్శనలకు అనుమతులొద్దు**

**డీజేలు, అసభ్యకర పాటలకు బదులు భక్తి--ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం**

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:**

వినాయక చవితి అంటే భక్తి.. విశ్వాసం.. సంప్రదాయం.. ఆధ్యాత్మికతకు ప్రతీక. కానీ గతంలో కొన్ని ప్రాంతాల్లో గణపతి ఉత్సవాల పేరుతో చోటుచేసుకున్న ఆర్భాటాలు, భారీ డీజేలు, సినిమా పాటలు, సినీ హీరోలు--క్రికెటర్లను పోలిన వేషాలు, సంప్రదాయానికి భిన్నమైన విగ్రహాలు, అలంకరణలు పండుగ అసలు స్ఫూర్తిని పక్కదారి పట్టించాయనే విమర్శలు ఉన్నాయి. అందుకే ఈసారి అయినా గత ఆర్భాటాలకు స్వస్తి పలికి.. గణపతి ఉత్సవాలను ఆధ్యాత్మికంగా నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది. గణపతి మండపం అంటే భక్తులు ప్రశాంతంగా పూజలు చేసుకునే ప్రదేశంగా ఉండాలి. దానికి భిన్నంగా దేవతా రూపాలను అనుకరించకుండా, హేళనకు తావిచ్చేలా లేదా వినోదాత్మకంగా మార్చే విధంగా ఏర్పాటు చేసే ప్రదర్శనలకు ఉత్సవ కమిటీలు దూరంగా ఉండాలి. సంప్రదాయాలకు విరుద్ధంగా, భక్తుల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉన్న ప్రదర్శనలకు ముందస్తు అనుమతులు ఇవ్వకుండా సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

### గణపతి మండపమా.. వినోద వేదికా?

గతంలో కొన్ని చోట్ల గణపతి విగ్రహాల ముందు సినిమా పాటలు, ఐటెం సాంగ్స్ పెట్టి డీజేలు హోరెత్తించడం, సినీ సంస్కృతిని ఉత్సవాల్లోకి తీసుకురావడం కనిపించింది. యువత ఉత్సాహాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. కానీ ఆ ఉత్సాహానికి ఒక పరిమితి, ఒక బాధ్యత ఉండాలి. వినాయకుడి ముందు భక్తి గీతాలు వినిపించాలి.. సినిమా పాటలు కాదు. గణపతి మహిమ చెప్పాలి.. సినీ పాత్రలను ప్రదర్శించాల్సిన అవసరం లేదు.

### సంప్రదాయం కనిపించాలి.. ఆర్భాటం కాదు.

మండపాల్లోనూ మార్పు రావాలివిగ్రహాలు, మండపాల అలంకరణలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్లాస్టిక్, థర్మాకోల్ వంటి పదార్థాలకు బదులుగా మట్టి, వెదురు, ఆకులు, పూలు, సహజ పదార్థాలను వినియోగించాలి. పర్యావరణాన్ని కాపాడే గణపతి ఉత్సవమే నిజమైన భక్తికి నిదర్శనం. అలాగే ఉత్సవాల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగించేంత శబ్దం చేయడం, రాకపోకలకు ఇబ్బంది కలిగించడం, రాత్రివేళల్లో అధిక శబ్దంతో కార్యక్రమాలు నిర్వహించడం వంటి వాటిపైనా నిర్వాహకులు నియంత్రణ పాటించాలి.

### ఈసారి ఆదర్శంగా నిలుద్దాం

గణపతి ఉత్సవ కమిటీలు ఈసారి కొత్త ఆలోచనతో ముందుకు రావాలి. భక్తి గీతాలు, గణపతి తత్త్వంపై అవగాహన కార్యక్రమాలు, పురాణ విశేషాలు, విద్యార్థులకు ప్రేరణ కలిగించే కార్యక్రమాలు, రక్తదానం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తే ఉత్సవాలకు మరింత సార్థకత చేకూరుతుంది.

గతంలో ఏం జరిగిందన్నది గతమే.. కానీ ఈసారి ఏం చేయాలన్నది మన చేతుల్లోనే ఉంది.

ఆర్భాటానికి బదులు ఆధ్యాత్మికత..
అనుకరణకు బదులు సంప్రదాయం..
శబ్దానికి బదులు భక్తి..
ప్లాస్టిక్‌కు బదులు ప్రకృతి..
వినోదానికి బదులు సేవ..



ఇదే ఈ ఏడాది గణపతి ఉత్సవాల సందేశంగా మారాలి. వినాయకుడి పేరుతో మన వినోదాన్ని జరుపుకోవడం కాదు.. వినాయకుడి స్ఫూర్తితో సమాజానికి మంచి చేయడమే నిజమైన ఉత్సవం.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం గురువులే సమాజ నిర్మాతలు

**మండల విద్యాధికారి రాజు నాయక్**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతోపాటు విలువలు, క్రమశిక్షణ, నైతికతను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులేనని మండల విద్యాధికారి ఎం. రాజు నాయక్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని రాజేశ్వర్ రెడ్డి గానామృతంతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మండల పరిధిలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కె. ప్రభు రాథోడ్ (ఎస్ఏ), వసంత రాణి (ఎస్ఏ), ఎం. సదానంద స్వామి (ఎస్‌జీటీ), జె. సూర్యనారాయణ (ఎస్‌జీటీ), ఎం.డి. ఖాదర్ (ఎస్‌జీటీ), కవిత (ఎస్‌జీటీ)లను సత్కరించారు. అదేవిధంగా




మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కె. సరస్వతి (ఎస్ఏ, తెలుగు), బి. రజిత (ఎస్ఏ, భౌతికశాస్త్రం), ఎ. కుర్మయ్య (ఎస్‌జీటీ), ఎస్. మమత (ఎస్‌జీటీ), వి. మంజుల (ఎస్ఏ, సాంఘికశాస్త్రం), జి. కీర్తి (ఎస్ఏ, జీవశాస్త్రం), వనజలత (ఎస్‌జీటీ), దీపిక (ఎస్‌జీటీ), కె. వాణి (ఎస్ఏ, ఇంగ్లిష్), కె. పుష్పలత (ఎస్‌జీటీ), ఎన్. లక్ష్మి (ఎస్‌జీటీ), ఎం. శ్రీనివాస్ (ఎస్‌జీటీ), ఎన్. బసమ్మ (సీఆర్‌టీ, హిందీ), ఎం. రామేశ్వరి (ఆశ్రమ పాఠశాల పీఈటీ)లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జె. రామ్‌లాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవప్రదమైనదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని, గురువులే నవ సమాజ నిర్మాతలని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి. సమీ, నంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. సురేందర్ రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, మండల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# పిల్లల మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయి

**స్నేహపూర్వక భావజాలంతో ఆటలు కొనసాగించాలి**

**మండల విద్యాధికారి సైదులు, ఎస్ ఐ కృష్ణ రెడ్డీ**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా క్రీడలు పిల్లల దేహదారు డ్యానికి మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని జగదేవపూర్ మండలం విద్యాధికారి సైదులు స్థానిక ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. గజ్వేల్ డివిజన్ ట్రస్మ క్రీడలు జగదేవపూర్ మండల కేంద్రంలో గల ది మాస్టర్ మైండ్ పాఠశాలలో నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. అలాగే విద్యార్థులు క్రీడలను స్నేహపూర్వక శైలిలో ఆడాలని అన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల మానసిక శక్తి దృఢంగా మారుతుందని తెలిపారు. పిల్లలు చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో ఉండాలని అన్నారు. అనంతరం గజ్వేల్ డివిజన్ ట్రస్మ అధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ట్రస్మ గజ్వేల్ డివిజన్ స్పోర్ట్స్ మీట్ జగదేవపూర్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఆటల్లో గజ్వేల్ డివిజన్ లోని 31 ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనున్నాయని అన్నారు. సుమారు గజ్వేల్ డివిజన్ లోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్నాయని తెలిపారు. మొత్తం గా 250 టీమ్ లు పాల్గొనగా సుమారు 3000 మంది విద్యార్థులు ఈ పోటీల్లో



పాల్గొంటారని తెలిపారు. గెలిచిన ఓడిన ప్రతి టీము ట్రస్మ టీమ్ మాత్రమే అని అన్నారు. విద్యార్థుల్లో దాగునున్న ప్రతిభను వెలికి తీయడానికే ఈ ఆటలు ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం అక్షర పాఠశాల జగదేవపూర్ కరెస్పాండ్ రామస్వామి మాట్లాడుతూ జగదేవపూర్ లో ఈ పోటీలు నిర్వహిస్తున్నందున అందుకు సహకరించి ట్రస్మ సంఘానికి మరియు ఆయా పాఠశాలల కోరిస్పోడెంట్స్ కు స్వాగతం శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి,

**మండల విద్యాధికారి సైదులు,**

స్థానిక సర్పంచ్ పానుగట్ల శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎస్ ఐ కృష్ణా రెడ్డి , ట్రస్మ సిద్దిపేట జిల్లా కారదర్శి జి. ఇన్నా రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, ట్రస్మ గజ్వేల్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి సంతోష్ , కోశాధికారి విశ్వనాథ్ కోశాధికారి స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ ఇంచార్జి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ డివిజన్ ట్రస్మ కరస్పాండేట్స్ శశిదర్శర్మ, రావుప్యాన్, అంబాదాస్, చంటి, జ్ఞానప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్, నరసింహ రెడ్డి, ఆంజనేయులు వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

**వర్గల్ మండల బీజేపీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర విమోచన అధికారికంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ఐ రాజు కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పరిపాలించి సమైక్య దినోత్సవం పేరుతో తెలంగాణ ప్రజలు మోసం చేసింది అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేస్తూ కాలం గడుపుతుంది అని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎల్కంటి సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు వంజరీ రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు మన్నే శేఖర్ దాతర్ పల్లి సర్పంచ్ దివ్యరాజు మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి మండల ఉపాధ్యక్షులు కూర స్వామి శాతం స్వామి నరసింహారెడ్డి సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ ఆనంద్ సాయి మండల సీనియర్ నాయకులు బోయిని సత్యం కర్నాల శ్రీనివాస్ రిమ్మనగూడ వార్డ్ మెంబర్ బాచిని శివప్రసాద్ మండల నాయకులు మల్లేశం కర్ణాకర్ నరేష్ లింగస్వామి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న భక్తులు



**అగ్నిధార న్యూస్ గండీడ్:**

మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామంలో శ్రావణ అమావాస్య సందర్భంగా పబ్బతి ఆంజనేయ స్వామి భజనమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహాన్ని గ్రామంలో భక్తుల నామస్మరణలు, భజనల మధ్య ఘనంగా ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భజనమండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ అమావాస్యను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఆంజనేయ స్వామిని భక్తిశ్రద్ధలతో కొలిచి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సుజాత ఆంజనేయులు, ఉపసర్పంచ్ భీమయ్య, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ వెంకటయ్య, మొరంబాయి శ్రీనివాస్‌రెడ్డి, కేశవులు, కుదుముల రాజు, శాఖ వెంకటయ్యతో పాటు భజన భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతకాని బాంధవుల పొలాల పండుగ



**మట్టి బసవన్నల ఊరేగింపు.. చెరువులో నిమజ్జనం**

**అగ్నిధార న్యూస్,(నెన్నెల) :**

నెన్నెల మండల కేంద్రంలో నేతకాని కుల బాంధవుల ఆధ్వర్యంలో పొలాల అమావాస్య వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ రెండో రోజు సంప్రదాయంలో భాగంగా మట్టి బసవన్నల ప్రతిమలను ఊరేగింపుగా చెరువు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. నేతకాని సమాజంలో తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆచారానికి ప్రత్యేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందని కుల బాంధవులు తెలిపారు. వ్యవసాయంలో కీలక పాత్ర పోషించే ఎద్దులను బసవన్నగా భావించి పూజించడం ద్వారా పశుసంపద పట్ల కృతజ్ఞతను చాటుతామని పేర్కొన్నారు. పశువులు లేని కుటుంబాలు సైతం పండుగ సందర్భంగా మట్టితో బసవన్నల ప్రతిమలను తయారు చేసి పసుపు, కుంకుమలతో అలంకరించి పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పండుగ రెండో రోజు మట్టి బసవన్నలను ఊరేగింపుగా చెరువు వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 'అంపడం' పేరుతో నిమజ్జనం చేశారు. కుటుంబాలు, గ్రామ ప్రజలు, పశుసంపద సుభిక్షంగా ఉండాలని, ప్రకృతి మాత చల్లగా చూడాలని ఈ సందర్భంగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ వేడుకల ద్వారా నేతకాని కుల బాంధవులు ఒకచోట చేరి తమ సంప్రదాయాలను కొనసాగించడంతో పాటు సమాజంలో ఐక్యత, ఆత్మీయతను పెంపొందించుకుంటున్నారని దుర్గం క్రిష్ణస్వామి, దళిత రత్న అవార్డు గ్రహీత తెలిపారు. తరతరాలుగా వస్తున్న నేతకాని సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

## 8వ డివిజన్‌లో కాంగ్రెస్ వెయ్యి రోజుల సంబరాలు



**అగ్నిధార న్యూస్,(రామగుండం) :**

రామగుండం 8వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెయ్యి రోజుల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ పుష్పలత బాబు ఆధ్వర్యంలో, డివిజన్ ఇన్‌చార్జి బెందె నాగభూషణం గౌడ్ సహకారంతో శుక్రవారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ డివిజన్‌లో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జోనల్ ఇన్‌చార్జి కాల్వ లింగస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం అన్నదానం మహాదానం

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



జగదేవపూర్ మండలంలోని స్థానిక కూరగాయల అంగడి బజారు వద్ద అమావాస్య అన్న ప్రసాద వాసవి జగదేవవపూర్ ఆర్యవైశ్య సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు వారు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో నిర్వహిస్తున్న అమావాస్య అన్నదానం ఎంతో పవిత్రమైన కార్యక్రమం అని అమావాస్య రోజున అన్నదానం చేస్తే పితృదేవతలకు మోక్షం కలుగుతుందని, అమావాస్య రోజున అన్నదానం చేసిన వస్త్రదానం చేసిన పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని ప్రతి అమావాస్య రోజున జగదేవపూర్ అమావాస్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల మహాసభ అధ్యక్షులు గుబ్బ శ్రీనివాసరావు, పెద్ది శ్రీనివాస్, వల్లాల వెంకటేష్ , మడిపడిగే శేఖర్ , చిగుళ్లపల్లి వెంకటేశం , జూలకంటి కృష్ణమూర్తి . జూలకంటి భాస్కర్ '. అమర రామ్ నివాస్, అయిత వెంకటేశం ,తాటి శంకర్, బుద్ధ లక్ష్మీ నరసయ్య ,బుద్ధ వెంకటేశం, బుద్ధ రాములు, రావి కంటి బాల నర్సయ్య, అయిత విట్టలేష్,అయిత బాలరాజ్ , పాల్గొన్నారు

